లయన్‌ డిస్ట్రిక్ట్‌ వైస్‌ గవర్నర్‌గా అశోక్‌కుమార్‌



కాప్రా: ఇంటర్నేషనల్‌ అసోసియేషన్‌ ఆఫ్‌ లయన్స్‌ క్లబ్‌ లయన్స్‌ డిస్ట్రిక్ట్‌ 320 హెచ్‌ రెండో వైస్‌ గవర్నర్‌గా అశోక్‌కుమార్‌ స్పైస్‌ ఎన్నికయ్యారు. మొత్తం 146 ఓట్లకు 121 ఓట్లు సాధించి ఆయన సమీప ప్రత్యర్థి గోపాల్‌రావుపై ఘన విజయం సాధించారు. లయన్స్‌ డిస్ట్రిక్ట్‌ 320హెచ్‌ రెండో వైస్‌ గవర్నర్‌గా అశోక్‌కుమార్‌ స్పైస్‌ ఏడాది పాటు కొనసాగనున్నారు. కులం, మతం, ప్రాంతం అని తేడా లేకుండా అందరూ నా వాళ్లు అనే భావనతోనే సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని, అవే తనను ఈ స్థాయికి తీసుకొచ్చాయని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

మల్కాజిగిరి: మైనంపల్లి సోషల్‌ సర్వీసెస్‌ ఆర్గనైజేషన్‌, పిట్టల శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో సఫిల్‌గూడలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి విస్తృతంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్‌, జితేంద్రనాథ్‌, ఇన్‌చార్జి లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్‌, పిట్టల సాయికిరణ్‌, నాగరాజు తదితరులున్నారు.

రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలుసుకోవాలి



నాచారం డెక్కన్‌ స్ప్రింగ్స్‌ గ్లోబల్‌ స్కూల్‌ విద్యార్థుల ప్రదర్శన

మల్లాపూర్‌: రాజ్యాంగ ప్రాముఖ్యత, రూపకర్త డాక్టర్‌ బీఆర్‌. అంబేడ్కర్‌ గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నాచారం డెక్కన్‌ స్ప్రింగ్స్‌ గ్లోబల్‌ స్కూల్‌ చైర్మన్‌ నవనీతరావు అన్నారు. శుక్రవారం పాఠశాలలో ముందస్తుగా డాక్టర్‌ బీఆర్‌.అంబేడ్కర్‌ జయంతిని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు అంబేడ్కర్‌ వేషధారణ, ఆయన ప్రసంగాలతో అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల మేనేజింగ్‌ డైరెక్టర్‌ నవీన్‌కుమార్‌, డైరెక్టర్‌ కమలామనోహర్‌రావు, కిషోర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌ సుమామీనన్‌ తదితరులున్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా పూలే జయంతి వేడుకలు

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్‌, మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మేడ్చల్‌ కలెక్టరేట్‌లో జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. జిల్లా అధికారులు, ఉద్యోగులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ పూలే చేసిన సామాజిక సేవలను వారు స్మరించుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ జిల్లా అధికారి ఝాన్సీరాణి, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ జిల్లా అధికారి వినోద్‌కుమార్‌, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావు, వివిధ శాఖల అధికారులు ఎల్‌.రామ్మోహన్‌, వెంకట నర్సయ్య, అధ్యక్షులు, మేడ్చల్‌ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పోచారం: రోడ్డు పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన పోచారం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్‌ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. తేనుగూడెంలో రహదారి పక్కన ఓ వ్యక్తి అపస్మారకస్థితిలో పడిపోయి ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వారు 108కు సమాచారం ఇచ్చారు. పరిశీలించిన సిబ్బంది మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు భిక్షాటన చేసేవాడని స్థానికులు చెబుతున్నారు. అనారోగ్యంతో మృతి చెంది ఉండొచ్చని భావిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.



వెంకటాపురంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్‌ సబిత


ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్‌


గౌతంనగర్‌లో కార్పొరేటర్‌ సునీత

అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే విశేష కృషి

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంత్యుత్సవాలు

ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్ల పరిధిలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంత్యుత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం వివిధ పార్టీల నేతలు పూలే విగ్రహం, చిత్రపటాలకు నివాళులర్పించిన ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలు మనమంతా కొనసాగిద్దామని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు.

– ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్ల బృందం


సైనిక్‌పురిలో పూలే విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీ ఈటల, ఎమ్మెల్యే బండారి


ఓల్డ్‌ అల్వాల్‌లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, కార్పొరేటర్‌ రాజ్‌జితేంద్రనాథ్‌


పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్‌ శ్రీవాణి


చిలుకానగర్‌ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న స్థానిక బీఆర్‌ఎస్‌ నేతలు


నాచారం వార్డు కార్యాలయంలో కార్పొరేటర్‌ శాంతి సాయిజెన్‌శేఖర్‌


పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు


కుషాయిగూడలో కార్పొరేటర్‌ బొంతు శ్రీదేవి..

ఆస్తికోసమే సవతి కుమార్తెను హత్యచేసిన తల్లి

మిస్టరీని ఛేదించిన మేడిపల్లి పోలీసులు



మేడిపల్లి: ఆస్తిని కాజేయాలని దుర్బుద్ధితో సవతి తల్లి పలువురితో కలిసి కుమార్తెను అమానుషంగా హత్య చేసి మూసి వాగులో పూడ్చి పెట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్‌ లక్ష్మీనగర్‌ కాలనీలో నివాసం ఉంటున్న జాటోత్‌ పీనా నాయక్‌ (55)ఉస్మానియా యూనివర్సిటీలో లైబ్రరీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. తన కుమార్తె మహేశ్వరి (26)నిమ్స్‌లో కాంటాక్టు పద్ధతిలో స్టాఫ్‌ నర్సుగా పని చేస్తుండేది. కాగా మొదటి భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో లలితను రెండో వివాహం చేసుకున్నాడు వీరికి ఓ కుమార్తె ఉంది. మొదటి భార్య కూతురైన మహేశ్వరికి వివాహమైన తరువాత కొన్నాళ్లకే వివిధ కారణాలతో విడాకులు అయ్యాయి. అయితే మళ్లీ పెళ్లి చేయాలని తండ్రి అనుకున్నాడు. అతడికి స్థానికంగా రెండు ఇళ్లు ఉండటంతో ఓ ఇంటిని కూమార్తెకు ఇచ్చి రెండో పెళ్లి చేయాలనుకున్నాడు. దీంతో రెండు ఇళ్లు తన కుమార్తెకే ఉండాలని లలిత మహేశ్వరిని హత్య చేయాలని నిర్ణయించుకుంది. ఆమె మేనబావైన కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రవికి విషయం చెప్పింది. అతడు స్నేహితుడితో కలిసి డిసెంబర్‌ 7న మహేశ్వరి తండ్రి ఇంట్లో లేని సమయంలో ఒంటరిగా ఉన్న మహేశ్వరిని హత్యచేశారు. అనంతరం కారులో రవి స్వగ్రామం శాలిగౌరారం గ్రామం, సూర్యాపేట జిల్లాకు మృతదేహాన్ని తీసుకుని రాత్రి మూసీనది సమీపంలో పూడ్చి పెట్టారు. సుమారు 4 నెలలైనా కుమార్తె జాడ తెలియక పోవడంతో తండ్రి మేడిపల్లి పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్‌ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా కేసును ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు.

ఘనంగా 'ఈసీఐఎల్‌' వ్యవస్థాపక దినోత్సవం


ఈసీఐఎల్‌ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో సంస్థ సీఎండీ అనురాగ్‌కుమార్‌

కుషాయిగూడ: కార్మికులు, ఉద్యోగులంతా సమష్టిగా కృషిచేసి కేంద్ర ప్రభుత్వరంగ ఎలక్ట్రానిక్స్‌ కార్పొరేషన్‌ ఆఫ్‌ ఇండియా లిమిటెడ్‌ (ఈసీఐఎల్‌)ను ఉన్నత స్థానంలో నిలపాలని ఈసీఐఎల్‌ చైర్మన్‌ అండ్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ అనురాగ్‌కుమార్‌ అన్నారు. ఈసీఐఎల్‌ 58వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఈసీఐఎల్‌ ప్రధాన గేట్‌ వద్ద సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్‌ ఏఎస్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశరక్షణరంగం, పరిశోధనారంగాలకు ఈసీఐఎల్‌ అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదంతా సమష్టి కృషితోనే సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో సంస్థ అభ్యున్నతికి పాటుపడుతూ ఉన్నత స్థానాన్ని సొంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులు, ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈసీఐఎల్‌ డైరెక్టర్‌ టెక్నికల్‌ కృష్ణకుమార్‌తో పాటుగా వివిధ విభాగాల అధికారులు, యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

కాప్రా: ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుతో ఏఎస్‌రావునగర్‌ డివిజన్‌లో శుక్రవారం స్థానిక కాంగ్రెస్‌ నేతలు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ చేపట్టారు. జైబాపు, జైభీమ్‌, జై సంవిధాన్‌ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ ర్యాలీలో ఉప్పల్‌ కాంగ్రెస్‌ పార్టీ ఇన్‌చార్జ్‌ మందముల పరమేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ వారసత్వాన్ని అంబేడ్కర్‌ను బీజేపీ అవమానించడమంటే యావత్‌ దేశాన్ని అవమానించినట్లేనని అభిప్రాయపడ్డారు. కార్పొరేటర్‌ స్వర్ణరాజ్‌ శివమణి, డివిజన్‌ పార్టీ అధ్యక్షుడు కేౌట్టి ప్రసాద్‌, సీనియర్‌ నాయకులు కొత్త అంజిరెడ్డి, సీతారామ్‌రెడ్డి, రాజేందర్‌, విఠల్‌నాయక్‌ తదితరులు పాల్గొన్నారు.



ఏఎస్‌రావునగర్‌లో ర్యాలీ చేపడుతున్న కాంగ్రెస్‌ నేతలు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

బోడుప్పల్‌: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని ఏపీ, తెలంగాణ పాఠశాల రీజనల్‌ డైరెక్టర్‌ ఆఫ్‌ టెక్నాలజీ కౌశిక్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్‌ శుభోదయకాలనీలోని అకడమిక్‌ హైట్స్‌ పబ్లిక్‌ స్కూల్‌లో నిర్వహించిన కార్నివాల్‌ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ వేడుకల్లో గన్‌షాట్‌, రాక్‌ క్లైమ్బింగ్‌, ట్రాంపోలిన్‌, రోబోటిక్స్‌, లాంగ్వేజ్‌ కార్నర్‌, ఫేస్‌మాస్క్‌ , కీ చైన్‌ పెయింటింగ్‌ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన మ్యాజిక్‌ షో ఆహుతులను ఆకట్టుకుంది. పాఠశాల డైరెక్టర్‌ రూపారెడ్డి, రీజినల్‌ అకాడమీ కో–ఆర్డినేటర్‌ సునీత, ప్రిన్సిపాల్స్‌ సరిత విలియన్స్‌, నీలిమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై దాడి

నలుగురి అరెస్ట్‌

మల్కాజిగిరి: ఓ అపార్ట్‌మెంట్‌లో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరు నిర్వాహకులతో పాటు ఇద్దరు విటులను మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్‌ చేశారు. సాయినగర్‌లోని శ్రీసాయిరామ్‌ అపార్ట్‌మెంట్‌లో స్వప్న, నవనీత అనే మహిళలు ఫ్లాట్‌ అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం ఫ్లాట్‌పై దాడిచేసి స్వప్న, నవనీతతో పాటు ఆకుల తనీష్‌, పెనుమల కళ్యాణ్‌బాబులను పోలీసులు అరెస్ట్‌ చేశారు. వారి నుంచి రూ.2,930 నగదు, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్‌ సత్యనారాయణ తెలిపారు.

రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు

అల్వాల్‌: వెంకటాపురం డివిజన్‌ సన్‌రైస్‌ కాలనీలో రూ.25లక్షలతో నిర్మించనున్న బాక్స్‌డ్రైన్‌ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్‌ సబితాఅనీల్‌కిషోర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని చెప్పారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ బాక్స్‌డ్రైన్‌ పనులతో వర్షాకాలంలో వరద ముంపు సమస్య ఏర్పడిందన్నారు. నాయకులు అనీల్‌కిషోర్‌, విజయశేఖర్‌, పోతురాజు, మోసిన్‌, సురేష్‌, జనార్దన్‌ తదితరులున్నారు.


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

కదిలిన జలమండలి యంత్రాంగం

మరమ్మతులు మరూ..

సాక్షి ఎఫెక్ట్‌..

కుషాయిగూడ: మీర్‌పేట్‌–హెచ్‌బీ కాలనీ డివిజన్‌, మంగాపురం కాలనీలో గత నెల రోజులుగా నెలకొన్న కలుషిత తాగునీటి సమస్యపై సాక్షిలో 'నీళ్లిలా.. తాగేదెలా..?' అనే శీర్షికన ప్రచురించిన కథనానికి శుక్రవారం జలమండలి యంత్రాంగం కదిలింది. కలుషిత తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు ఎట్టకేలకు కార్యాచరణ మొదలుపెట్టారు. శుక్రవారం జలమండలి అధికారుల బృందం కాలనీని సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. పైప్‌లైన్లలో కెమెరాలతో సమస్యను గుర్తించే ప్రయత్నాలు మొదలుపెట్టారు. 1–2 రోజుల్లో సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందని జీఎం సంతోష్‌కుమార్‌ తెలిపారు. డీజీఎం సతీష్‌, వేణుగోపాల్‌ ఉన్నారు.


మంగాపురం కాలనీలో పర్యటిస్తున్న జలమండలి అధికారులు

కెప్టెన్‌ వీర రాజారెడ్డి పార్క్‌ అభివృద్ధికి కృషి చేస్తా

ఎంపీ ఈటల రాజేందర్‌

హబ్సిగూడ: కెప్టెన్‌ వీర రాజారెడ్డి పార్క్‌ అభివృద్ధికి సహకరించనున్నట్లు ఎంపీ ఈటల రాజేందర్‌ అన్నారు. శుక్రవారం వీర రాజరెడ్డి పార్క్‌ను స్థాపించి పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్క్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు ఆర్‌వీ శేఖర్‌ అధ్యక్షత వహించగా ఎంపీ ఈటల రాజేందర్‌ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్‌ కక్కిరేణి చేతన, బీజేపీ నేత రవీందర్‌రెడ్డి, సికింద్రాబాద్‌ డీసీ కంట్రోలర్‌ కల్నల్‌ హర్మన్‌జిత్‌సింగ్‌, జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్‌ జోనల్‌ కమిషనర్‌ ఆంజనేయులు తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్‌

అయ్యప్ప నామస్మరణతో సకల శుభాలు

రామంతాపూర్‌ : డివిజన్‌ పరిధిలోని గోకుల్‌నగర్‌ అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి విగ్రహ పునః ప్రతిష్ఠాపనోత్సవానికి ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన కలశంతో శిఖరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అయ్యప్పను స్మరిస్తే అన్ని శుభాలే కలుగుతాయని, ప్రతిఏటా అయ్యప్పస్వామి దీక్షలతో ఆధ్యాత్మిక భావనలు కలిగి ఆరోగ్యం ఆనందం సిద్ధిస్తుందన్నారు. ఆలయ ప్రతినిధి మురళీధర్‌ నాయర్‌తో పాటు రేవు నరసింహ, సర్వబాబుయాదవ్‌, గంధం నాగేశ్వరరావు, రాజిరెడ్డి, పవన్‌, నాంచారి, వంగాల సంతోష్‌గుప్తా తదితరులున్నారు.


అయ్యప్పస్వామి పునాది ప్రతిష్ఠాపనకు హాజరైన ఎమ్మెల్యే తదితరులు

వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

మల్కాజిగిరి: ఓల్డ్‌ నేరెడ్‌మెట్‌లోని విజయవాహిని చారిటబుల్‌ ఫౌండేషన్‌ వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్ధులకు కార్పొరేటర్‌ శ్రవణ్‌ పండ్లు, బ్రెడ్‌ పంపిణీ చేశారు. కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలు నిర్వహించడం సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. నందుయాదవ్‌, మురళీగౌడ్‌, మాధవ్‌, సతీష్‌, వెంకటేష్‌యాదవ్‌, ప్రభాకర్‌ తదితరులున్నారు.

నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్‌: నాచారం ఇండోర్‌ సబ్‌స్టేషన్‌ (కాకతీయ కర్షక్‌) పరిధిలోని 11కేవీ రాంరెడ్డినగర్‌ ఫీడర్‌ మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌ సరఫరాను నిలిపేస్తున్నట్లు నాచారం విద్యుత్‌ ఏఈ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. దుర్గానగర్‌, బాబానగర్‌, నాచారం విలేజ్‌, ఎర్రకుంట, అంబేడ్కర్‌నగర్‌, కమాలాబాయినగర్‌, హనుమాన్‌నగర్‌, సావర్కర్‌నగర్‌, రాంరెడ్డి, జనప్రియ అపార్ట్‌మెంట్స్‌, శ్రీరామ్‌నగర్‌ కాలనీలో విద్యుత్‌ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

రామంతాపూర్‌ : సబ్‌స్టేషన్‌ పరిధిలోని కామాక్షిపురం ఫీడర్‌ మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకు కామాక్షిపురం, వివేక్‌నగర్‌, వాసవినగర్‌, రాంరెడ్డినగర్‌ తదితర ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ లావణ్య తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

మేడిపల్లి: 11కేవీ ఆర్టీసీ కాలనీ ఫీడర్‌ పరిధిలో సమ్మర్‌ యాక్షన్‌ ప్లాన్‌ పనుల మరమ్మతుల కారణంగా 33/11 కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్‌ పరిధిలో శనివారం మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

– 11 కేవీ మైవిల్లాస్‌ ,పెద్దమ్మగుడి ఫీడర్‌ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా 33/11 కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్‌ పరిధిలో సాయంత్రం 4.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జై శ్రీరామ్‌కాలనీ, కాకతీయ కాలనీ, అరవిందఎన్‌క్లేవ్‌ తదితర ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

బోడుప్పల్‌: సమ్మర్‌ యాక్షన్‌ ప్లాన్‌లో భాగంగా శనివారం పలు కాలనీల్లో విద్యుత్‌ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు న్యూ భవానీనగర్‌, రాజశేఖర్‌ కాలనీ, గాయత్రీహిల్స్‌ కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాయినగర్‌, ఆర్‌ఎస్‌ఎస్‌ కాలనీ, అమ్మసాని వెంకట్‌రెడ్డి కాలనీ, పద్మావతికాలనీ, ఆర్‌ఎస్‌ఎస్‌ డ్రీమ్‌ హోమ్స్‌ కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.

– ఇందిరానగర్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇందిరానగర్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలో భవానీనగర్‌.సుభాష్‌నగర్‌, మనసాని కాలనీ, ఎస్‌బీఆర్‌ కాలనీ, శుభోదయకాలనీ, మారుతీనగర్‌, టెలిఫోన్‌ కాలనీ, వివేకానందనగర్‌, ఎస్‌ఐఎస్‌ కాలనీ, భీమ్‌రెడ్డినగర్‌, అన్నపూర్ణ కాలనీ, పద్మావతి కాలనీ, ఆర్‌ఎస్‌ఎస్‌ కాలనీ, కమలానగర్‌, సాయినగర్‌ కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ వేణుగోపాల్‌ వెల్లడించారు.

మేడిపల్లి: 11కేవి పర్వతాపూర్‌ ఫీడర్‌ పరిధిలో సమ్మర్‌ యాక్షన్‌ ప్లాన్‌ పనుల మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పర్వతాపూర్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలో శనివారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు మల్లికార్జుననగర్‌ ఫేజ్‌–1,పర్వతాపూర్‌ ఓల్డ్‌విలేజ్‌, ఎస్‌వీఎస్‌ అపార్టుమెంట్స్‌, కాలనీల్లో కరెంట్‌ నిలిపి వేయబడుతుందని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

– 11కేవీ ఉప్పల్‌ హిల్స్‌ ఫీడర్‌ పరిధిలో సమ్మర్‌ యాక్షన్‌ ప్లాన్‌ పనుల మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పీర్జాదిగూడ సబ్‌స్టేషన్‌ పరిధిలో మధ్యాహ్నం 3.00 నుంచి 3.30గంటల వరకు కుర్మానగర్‌ ఉప్పల్‌హిల్స్‌, బృందావన్‌ కాలనీ, రాధాకృష్ణ కాలనీ,బాలాజీ టౌన్‌షిప్‌, గాయత్రినగర్‌ ఫేజ్‌–1,2, లక్ష్మీనగర్‌ కాలనీ, ఓల్డ్‌ పీర్జాదిగూడ, చెన్నారెడ్డి కాలనీలలో కరెంటు నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈ ప్రకటనలో కోరారు.

ఉప్పల్‌: స్నేహపురి 11 కేవీ ఫీడర్‌ మరమ్మతుల కారణంగా ఐఐటీసీ సబ్‌స్టేషన్‌ పరిధిలోని శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు స్నేహపురికాలనీ, శ్రీనగర్‌ కాలనీ, భవానీనగర్‌ వీధి నంబర్‌ 3,4,5, వీఎస్టీ కాలనీ, పీఅండ్‌టీ కాలనీ, నాచారం మెయిన్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.

హెచ్‌ఎండీఏ భగాయత్‌ లే అవుట్‌లోని ఉప్పల్‌ విజయపురి కాలనీ 11 కేవీ ఫీడర్‌ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉప్పల్‌ భగాయత్‌, బోప్పన్న చెరువు లేన్‌, హెచ్‌ఎండీఏ లే అవుట్‌ తదితర ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ కిరణ్‌కుమార్‌ రెడ్డి తెలిపారు.